ఈ వారం శృంగారకథ

# మూడ్ కంట్రోల్

సాధ్యమైనంత అందంగా తయారై అద్దం ముందుకొచ్చింది శృజన. ఎదురుగా ప్రతిబింబిస్తున్న తన ఆకారం చూసుకొని మురిసిపోతున్నదామె.

'నిజంగా తను ఎంత అందంగా వుంటుంది? తనకే ముద్దుపెట్టుకోవాలనిపిస్తున్నది. ఇంకా సప్తాద్రి ఎలా వుండగలడు? అస్తమానం తన కొంగంటి తిరుగుతాడని విసుక్కుంటూండేది కాని, ఇంత అందమైన ఆడదానికి భర్తగా అది అతనికి సహజమే' అనిపించింది శృజనకి.

వెంటనే ప్రొద్దున ఆఫీసుకి వెళుతూ భర్త సప్తాద్రి అన్న మాటలు గుర్తుకువచ్చాయి. "ప్రియా శృజనా నీ అందాన్ని విడిచి నేను ఆఫీసుకి పోలేక పోతున్నాను. తప్పక మనసుని దృఢం చేసుకొని వెళ్ళినా; చూసే ప్రతి ఫైల్లోనూ నీ సుందర ముఖారవిందం. ఆ చిలిపి కళ్ళు. నాకు ప్రత్యక్ష మవుతుంటాయి. ఎప్పుడెప్పుడు సాయమవుతుందా? ఎప్పుడు ఇల్లు చేరుకొని నిన్ను ముద్దుల్లో ముంచెత్తుదామా? అనిపిస్తుంది. అంతటి ఆశతో ఇంటికివచ్చే నాకు నువ్వు ఎట్టి అలంకరణలూ లేకుండా స్నానం గట్రా కూడా చెయ్యకుండా సాదా ముఖంలో ఎదురయితే నాకు ఆముదం త్రాగినంత నీరసం వస్తుంది. కాబట్టి డియర్! యీ రోజు నుంచీ ఆలా కాకుండా నేను వచ్చేవరికే ఒక సౌందర్య రాశిగా, నవవధువుగా, తయారయి వుండాలి. ముఖ్యంగా ఈ రోజు మాత్రం మన శోభనం రోజు కట్టుకొన్న తెల్లటి చీర కట్టుకొని, పరిమళాలు వెదజల్లే మరుమల్లెలు కురులనిండా పెట్టుకొని, సిగ్గుల సింగారివై నాకోరకై వేచియుండాలి సరేనా?" అని, తనచేత సరే అనిపించుకొని మరీ ఆఫీసుకి వెళ్ళాడు.

సప్తాద్రి వచ్చే టైమైంది అందుకే ఆమె భర్త చెప్పినవిధంగా తయారయింది. ముచ్చటగా జడలో అమర్చుకొన్న మల్లెపూల మాలను కొంచెం ముందుకి సవరించుకొని మళ్ళీ అద్దంలో కళ్ళారా చూసుకొంది. 'ఇప్పుడు యింకా బాగుంది' అనుకొంది.

"ఇంతటి అందాన్ని అమితమైన ఆశతో, ఆరగించాలని వచ్చే శ్రీవారికి, అనురాగంతో అర్పించాలి. తన వెచ్చని ఒడిలో అతన్ని చేర్చుకొని, ముచ్చటగా ముద్దులన్నీ చెల్లించాలి. ఏ భర్తయినా భార్యనుండి ఆశించేది అంతకు మించి ఇంకేముంటుంది? తనకి నచ్చిన భర్తతో శృంగారలాస్యం చెయ్యటానికి మించి ఆడదానికి అదృష్టమింకేముంటుంది?"

ఇంకా అయిదారు నిమిషాల్లో సప్తాద్రి వస్తాడు. వస్తూనే తన అందాన్ని చూస్తాడు.



మద్దిరాల ప్రసన్నకుమార్

చూస్తూనే కౌగిలింతల పులకింతలనిస్తాడు. కట్టుకొన్న చీరనీ, పెట్టుకున్న పూలని చూసి ఆనందంతో హృదయానికి హత్తుకొంటాడు. మనసారా చెక్కిలినొక్కుతూ మధురిమలు కురిపిస్తాడు. 'అబ్బా! ఆ ఆనందం ఎప్పుడు? ఆ రసాస్వాదన ఇంకెంత సేపటికి? ఆ అనురాగ పరిమళం ఇంకెన్ని క్షణాలకి?' శృజనలో కోరికలు పొంగులయి తెరలుతున్నాయి.

సప్తాద్రి రాకకై వేయి కన్నులతో అభిసారికలా ఎదురుచూస్తున్నది శృజన.

సహజంగా అప్పటి శృజన సౌందర్యం కొత్త పెళ్ళికూతురి సోయగాలను మించివుంది. శోభనపుగదిలో తొలి అడుగిడబోతున్న సిగ్గుల మొగ్గలా వుంది ఆ ముద్దులగుమ్మ.

సప్తాద్రి కోరినవిధంగా తెల్లని చీరకట్టుకొని అదే కలర్ బ్లౌజ్ వేసుకుంది. మధ్యాహ్నం కొనుక్కొచ్చిన సోలెడు మల్లెపూలను దండగా గ్రుచ్చి ముద్దుగా అలంకరించుకొంది. రోజుటికంటే కొంచెం పెద్దసైజులో బొట్టు పెట్టుకొంది. కళ్ళకి కాటుక కూడా కొంచెం ఎక్కువగానే అద్దుకొంది. సప్తాద్రికి ఇష్టమయిన బ్లూరంగు గాజులు రెండు చేతులకీ రెండు డజన్లు వేసుకొంది. పెదవులకి లిప్ స్టిక్ పూసుకుంది. చూస్తుంటే కొరకబుద్ధయ్యేలా ఉన్నాయి ఆమె అధరాలు. ఇరవై గోళ్ళకి ఎర్రటి గోళ్ళరంగు అలదుకొంది.

పడక మంచంమీద క్రొత్తదుప్పటి పరిచింది. పాలు వేడిగా కాచి ఫ్లాస్కులో రెడీగా వుంచింది. మంచంమీద, తను ధరించిన దుస్తులమీద, అక్కడక్కడా అత్తరు చల్లింది అగరవత్తులు తెచ్చి టేబుల్ మీద సిద్ధంగా వుంచింది.

తమ ద్వితీయ శోభనానికి అన్నిఏర్పాట్లూ చేసుకొని, ఒకటి రెండు పాట్లు వరిటూపుకొని. ఇక భర్త ఆగమనానికై నిరీక్షిస్తూ ప్రతి నిమిషమూ భారంగా గడుపుతున్నది శృజన.

అయిదింటికి రావలసిన సప్తాద్రి ఆరు దాటినా రాకపోవటంతో ఆమె నిరీక్షణ విరహం మార్పుచెందింది.

విరహపు వేదనతో మరోగంట గడిపింది.

# ఆడపడుచు ముగ్గు ముచ్చట్లు



G. సుభాశ్రీనివాస్,
(బుజ్జిబాబు)-పాలకొల్లు

అయినా సప్తాద్రి ఇంటికి రాలేదు. ఇక విసుగు పుట్టి, డ్రస్ మార్చేసుకొని, చేసుకొన్న ఏర్పాట్లనీ తీసేద్దామనుకొంది. కాని, ఆ వెంటనే అతను వస్తే? తాను ఇంతసేపూ చేసింది వృధా అవుతుందని. తన మాటవిన లేదని శ్రీవారు అలిగే ప్రమాదంకూడా వుందని ఇంకాసేపు చూడటానికి నిర్ణయించుకొంది.

కాసేపు చూసి మూడ్ చెడకుండా వుండటంకోసం సెక్స్ పుస్తకం ఒకటి తీసి చదవటం ప్రారంభించింది.

అది చదువుతూ అందులోని అంశాలన్నీ తనకు అన్వయించుకొంటూ భర్తను భార్య సెక్స్‌పరంగా ఏ విధంగా సుఖపెట్టగలదో ఆ పుస్తకం ద్వారా తెలుసుకొంటూ అందులోని మధుర సుఖాలను కళ్ళముందు ప్రత్యక్ష పరుచుకొంటూ ఊహాలోకాల్లో తేలిపోతుంటే కాలం మరో రెండు గంటలు గడిచిపోయిందన్న విషయం ఆమెకి తెలియలేదు. మరో అరగంటకి కాని ఆమె చేతిలోని పుస్తకం పూర్తికాలేదు.

అపుడు టైం చూసుకొని అతని రాడని నిర్ధారణకి వచ్చినా? వస్తాడేమోనన్న ఆశ మాత్రం అంతరించకపోవటంతో ఇంకాస్త కాలం గడపటం కోసం ఆ పుస్తకంలోని ముఖ్యఘట్టాలను మళ్ళీతీసి చదవటం మొదలు పెట్టింది.

✽ ✽ ✽

కిటికీలోగుండా తొంగిచూసి ఇంకా నిద్రపోలేదన్న నమ్మకంతో తలుపు తట్టాడతను.

తలుపు తెరుచుకోగానే మల్లెపూలు గుప్పుమన్నాయి.

"ఇప్పటిదాకా చూసి వాన బాగా పెరిగిపోవటంతో ఇప్పుడే తలుపులు వేశాను" అంటున్న ఆమె కంఠం ఆశ్చర్యంతో ఆగిపోయింది.

"ఏమిటి అలా చూస్తున్నారు? నన్ను గుర్తుపట్టలేదాఏమిటి?" వణుకుతున్న పెదవులతో తడబడుతూ అన్నాడతను.

"మీరు.... వారి స్నేహితులు కదూ?" సాలోచనగా గుర్తుతెచ్చుకొంటూ అన్నది.

"అవునండీ. నా పేరు రామం. వర్షంలో పూర్తిగా తడిసిపోయాను. ఇంకా మైలు నడిస్తేకాని మా వూరు రాదు. ఒక్క అడుగుకూడా ముందుకి వెయ్యటం కష్టంగా వుంది. అందుకని కాసేపు ఇక్కడ ఆగిపోదామని వచ్చాను. అభ్యంతర పెట్టరనుకొంటాను." ఆమె ముఖంకేసి ప్రశ్నార్థకంగా చూస్తూ అన్నాడు.

"అబ్బెబ్బే! మా ఇంట్లో మీకు అభ్యంతరమెందుకుంటుంది. మా వారు, మీరు ఎంతటి స్నేహితులో నాకు తెలియదా? పూర్తిగా తడిసిపోయినట్లున్నారు, ఇలా లోపలకి రండి" అని సాదరంగా ఆహ్వానించి "ఇవిగో ఈ పొడిబట్టలు వేసుకోండి" అంటూ భర్తకు చెందిన దుస్తులు యిచ్చింది.


రామం తడిసిన ఒళ్ళు తుడుచుకొంటూ "బాగా చలిగా వుంది తలుపులు వెయ్యరా కొంచెం!" అన్నాడు.

శృజన వెంటనే ఆ పని చేసింది.

అమాంతం అక్కడున్న కుర్చీలో కూలబడి నీళ్ళు కారుతున్న తలను తుడుచుకోసాగాడు రామం. ఎంతోసేపు వానలో తడవటం వల్ల కాబోలు తుడుచుకొంటున్న అతని చేతులతో పాటు శరీరం మొత్తం గజగజ వణుకుతున్నది.

వణుకుతున్న కంఠంతోనే "శృజనా!" అని పిలిచాడు.

అతని పరిస్థితికి శృజనకి బాగా జాలేసింది అతని శరీరంలోని అన్ని అంగాలు చలితో నీలుక్కుపోతున్నాయి.



అతని పిలుపు వినికూడా అసహజమేమో నని వినినట్లు నటించింది.

ఆమె కళ్ళల్లోకి జాలిగా చూశాడు రామం.

ఆ చూపుల్ని ఇక భరించలేకపోయింది సృజన.

అతని దగ్గరికిచేరి చేతిలోని టవలందుకొని తల తుడవటం ప్రారంభించింది.

ఆమె చేతుల కదలికకి గాజులు ఘల్లు ఘల్లున మ్రోగుతున్నాయి. అయిదు నిమిషాలకి రామం పరిస్థితి పూర్తిగా మెరుగుపడింది. సృజన తుడవటం ఆపేసి కూర్చుంది.

కాసేపు మౌనంగా ఒకరినొకరు చూస్తూ కూర్చున్నారు.

"ఆకలిగా వుంది అన్నం వుందా సృజనా?" ఆప్యాయంగా అడిగాడు.

"ఊఁ!" అని తల వూపింది సృజన.

"మరి పెట్టవా?"

"సరే" అని లోపలికి వెళ్ళింది సృజన. మనస్సు ఎందుకో తికమక అవుతున్నది. ఒకసారి టైం చూసుకొంది- పదకొండు గంటలు దాటింది. 'అంటే ఇంకా సన్యాద్రి రాదు. అంటే ఈ రాత్రంతా ఇతనితో ఒంటరిగా.... ఆ తరువాత ఊహించలేకపోయింది.

సృజన లోపలికి వెళ్ళగానే చుట్టూ పరికించి చూశాడు రామం. అక్కడ చెలరేగుతున్న పరిమళాల మధురిమలు, సుగంధ వాయువులు చెప్పక చెప్తున్నాయి శృంగారకేళికై ఎదురు చూస్తున్నట్లు.

రాత్రి సమయం.... అందమైన ఆడపిల్ల. ఏకాంతం.... రామం మనసులో చిన్న గిలిగింత చెలరేగింది. 'ఈ ఏర్పాట్లన్నీ తనకే సరిపోతాయి. ఈ అమ్మాయి అందాలన్నీ తన సొంతం కావాలి ఈ రోజు.'

అరగంట క్రితం వరకూ దావు దాతుకుల మధ్య కొట్టుమిట్టాడినప్పటికీ ఆ అవస్థ కాస్త దాటగానే అతనలా చెడు ఆలోచన చెయ్యడం నీచమైన మానవజాతి నైజాన్ని వ్యక్తపరుస్తున్నట్లుంది.

ఆ తర్వాత అతని కళ్ళు మంచమ్మీద తెరిచి బోర్లాపడివున్న పుస్తకంపై పడ్డాయి. అట్టపై



కిమీ తెలివి

ఇప్పుడు నేను నటిస్తున్న చిత్రాల్లో నేనెంత అర్ధనగ్నంగా పని చేస్తున్నా కొద్ది రోజుల్లో నాకంటూ ఒక స్థానం వస్తుంది. అప్పుడు చెప్తా ఈ ప్రొడ్యూసర్లు- డైరెక్టర్ల పని అంటోంది కిమీ కట్కర్.

ఇద్దరు స్త్రీ. పురుషుల నగ్నంగా కౌగిలించుకున్న బొమ్మలు వరావరి అతని మనసులోకి వెళ్ళాయి.

"అబ్బా, సృజనా!" మనసులో అనుకోబోయి మైకంలో బైటికే అనేశాడు.

అతని కళ్ళు ఆ పుస్తకం మీదనుంచి తప్పుకోకముందే "అన్నం పెట్టాను రండి" అంటూ ఎదురుగా వచ్చి పిలిచింది సృజన.

ఆమె అందాన్ని మరీ మరీ ఆశగా చూస్తూ ఆమె వెనకాల నడుస్తూ వెళ్ళాడు రామం.

అన్నం తినివచ్చి కూర్చొని ఆ పుస్తకం చేతిలోకి తీసుకొన్నాడు.

సృజన వచ్చి మౌనంగా నుంచుంది.

"రా సృజనా!" పిలిచాడు.

ఆమె అర్థంకానట్లు చూసింది.

"ఈ బొమ్మలు చూడు ఎంత బాగున్నాయో!" బొమ్మలను చూపిస్తూ అన్నాడు రామం.

తను ఆ విషయం మరచిపోయిన సంగతి అప్పుడు గుర్తుకొచ్చిన సృజన సిగ్గుతో తలవంచుకొని "సారి ఈ రోజు వారి కోరికపై ఇలా...."


"రెడీగా వున్నావని ఈ గదిని చూసిన మరుక్షణమే గ్రహించాను సృజనా! అందుకే సన్యాద్రి ఇంటికి రావటంలేదని కబురుచెప్పటానికి వచ్చిన నేను నీ స్థితి చూసి కావాలనే ఇక్కడ ఆగిపోయాను. నీ ఏర్పాట్లు వృధా కాకుండా, నీ మూడ్ చల్లారిపోకుండా ఆహాయి నేనిస్తానురా! మనమూ ఈ బొమ్మల్లా అయిపోదాంరా" అంటూ లేచి రెండడుగులు ముందుకేశాడు.

ఆ మాటలు సృజనకి తూటాల్లా తగిలాయి "దుర్మార్గుడా తెలిసినవాడివని ఆశ్రయమిచ్చి ఆదరిస్తే ఇంత విశ్వాసఘాతుకానికి పాల్పడతావా! సిగ్గులేదు నీకు!" ఆవేశంగా అనుతున్న ఆమె మాటలు పూర్తి కాకముందే–

"సిగ్గెందుకు చెలీ! సన్యాద్రి కంటే నేను అందగాడ్ని. పైగా పెళ్ళికానివాడ్ని. కొత్త కొత్త రుచులు మత్తుమత్తుగా చూపిస్తాను. అత్తరు ఘుమఘుమలు, మల్లెల మధురిమలు వేస్టవకుండా నీ శృంగారవాంఛను నేను తీరుస్తాను. కమాన్" ఆమె చేయి పట్టుకోబోయాడు.

"షటప్ చూడు మిస్టర్ రామం. అరగంట క్రితం నేను శృంగార రసాస్వాదనకై సమాట నిజం కాని నిన్ను చూసిన మరుక్షణంలో నాలో కరుణరసం పెల్లుబికి నిన్ను లోపలికి రానిచ్చి అన్నం పెట్టాడు. ఇప్పుడు నీ దుష్టబుద్ధి చూసి రౌద్రరసమూర్తినవుతున్నాను. నా ఆవేశ ఆగ్రహజ్వాలాల్లో నీవు భస్మం కాకముందే ఇక్కడినుంచి వెళ్ళిపో" హెచ్చరించింది సృజన.

క్షణంలో ఎరుపెక్కిన ఆమె కళ్ళు, ఉగ్రరూపం చూసిన రాముకి నిజంగానే భయం వేసింది. ఇక అక్కడ వుండటం ఎంతైనా ప్రమాదకరమనిపించింది. కిటికీలోంచి బైటికి తొంగిచూశాడు. వర్షం దాదాపుగా తగ్గిపో



యింది. బ్రతుకుజీవుడా అనుకొని ఎలాగో బైటపడ్డాడు రామం.

* * *

తెల్లవారింది.

సృజన మామూలుగా లేచి తన పనులు ప్రారంభించింది.

గంట తర్వాత సప్తాద్రి వచ్చాడు బుట్టెడు మల్లెపూలు తీసుకొని.

"హల్లో సృజనా! ఎన్ని మల్లెలు తెచ్చానో చూడు" బుట్టెడు పూలు ఆమె ముందు కుమ్మరించాడు.

"ఎందుకివన్నీ?" విస్తృతంగా ప్రశ్నించింది.

"ఎందుకేమిటి డియర్ నిన్న మిస్సయిన మన వైభవ రాత్రిని ఈరోజు మరింత ఉత్సాహంగా జరుపుకుందాం" అంటూ దోసెడు పూలు ఎత్తి తలంబ్రాల్లాగా సృజన శిరస్సున పోశాడు.

"ఛీ ఉండండీ మీరిలా నన్ను రెచ్చగొడతారు తీరా రాత్రయ్యే సరికే ఎటో తప్పించుకుంటారు. అప్పుడు నేనేం కావాలి? నా స్థితి ఎలా వుంటుందో ఊహించారా?"

"నువ్వు ఎంత రెచ్చిపోయినా? ఎంత మూడ్ ఎచ్చినా? కంట్రోల్ తప్పవని రాత్రి రుజువైందిగా" బుగ్గమీద చిటిక వేశాడు.

"అంటే...." సృజన అయోమయంలో పడింది.

"కంగారుపడకు డియర్ రాత్రి సంగతు

## శృంగార కథలకు ఆహ్వానం

రచయిత(త్రు)ల నుండి శృంగార కథలను ఆహ్వానిస్తున్నాం. కథలు 8 అరతావులు మించకుండా ఉండాలి, ప్రచురించిన ప్రతి శృంగార కథకు 150 రూపాయలు పారితోషికం ఉంటుంది. కథ మాకు చేరిన 15 రోజుల్లో ఏ విషయం మేమే తెలియజేస్తాం. కవరు మీద శృంగారకథ అని తప్పకుండా రాయాలి.

ల్నీ నకు తెలుసు. నేనే కావాలని రామం చేత అలా చేయించాను"

"ఏమిటీ! మీరా.... ఎందుకు?" సృజన ఆశ్చర్యానికి అంతులేదు. ఆశ్చర్యంతోపాటు భర్తమీద జుగుప్స కలిగింది.

చెపుతున్నా చెపుతున్నా నేనూ రామం మంచి స్నేహితులమని నీకు తెలుసు కదా! మా మధ్య ఎలాంటి దాపరికాలుండవు. ఆఖరికి సెక్స్ విషయాల్లో కూడా. రాత్రి మనం చేసుకొన్న ఏర్పాట్లు వాడికి చెప్పి, నా ఓపెన్ డ్యూటీ వాడిని చెయ్యమన్నాను. వాడప్పుడు స్త్రీల కలాంటి అమితమైన మూడ్ తెప్పించాడుకూడా ఆ స్థితిలో ఆడది ఏ పురుషుడికయినా లొంగిపోయి, తన శీలం కోల్పోయి, కలుషితమవుతుందని వాదించాడు. మంచి మనసున్న ఏ స్త్రీ అలా చెయ్యదని నేను వాదించాను. పర్యవసానంగా ఈ పందెం పెట్టుకొన్నాం. నువ్వు ఇంట్లోకి వెళ్ళినప్పుడు వాడు భద్రంగా తెచ్చుకొన్న టేప్‌రికార్డ్ మూలగా పెట్టి ఆన్ చేశాడు నీవా స్థితిలో ఆ విషయం గమనించలేదు. మీ మధ్య జరిగిన సంభాషణ అంతా వాడు వినిపించాడు. నన్ను పందెంలో గెలిపించడమే కాకుండా నీ గొప్పతోపాటు సమస్త స్త్రీ జాతి గొప్పనీ నిలబెట్టావు. ప్రేమాంజలులు ప్రియా అంటూ సృజన రెండు చేతులూ తీసుకొని హృదయానికి హత్తుకోబోయాడు సప్తాద్రి.

చివాల్న అతడ్ని విడిపించుకొని దూరంగా జరిగింది సృజన. ఇప్పుడామె ముక్కుపుటాలు అదురుతున్నాయి. కోపంతో, క్రోధంతో కసితో నిలువెల్లా ఒణికిపోతుంది.

ఆదికాదంటూ సప్తాద్రి చెప్పబోయినదేదో వినిపించుకోకుండా తీవ్రంగా అంది. నాలోని కంట్రోల్‌ని కనుక్కోడానికి నువ్వు నీ ఫ్రెండ్‌ని నా దగ్గరకు పంపించావు. ఇంతకంటె ఘోరం దారుణం ఆడదానికి వేరొకటి లేదు. నిన్నటి రాత్రే మనిద్దరి రాత్రి ఐ హేట్ యూ గుడ్ బై సూట్‌కేస్ సర్దుకోసాగింది. ●

## అంతరిక్షంలోకి ఉపగ్రహాలను పంపిన దేశాలు

| దేశము | సంవత్సరం | ఉపగ్రహం |
|---|---|---|
| రష్యా | 1957 | స్పుటలిక్ 1 |
| అమెరికా | 1958 | ఎక్స్‌ప్లోరర్ 1 |
| కెనడా | 1962 | ఎలొవెట్టె |
| ఇటలీ | 1964 | శాన్‌మార్కో 1 |
| ఫ్రాన్స్ | 1965 | ఏ-1 (ఆస్టెరిక్స్) |
| బ్రిటన్ | 1967 | ఏరియల్ 3 |
| ఆస్ట్రేలియా | 1967 | రెసాట్ 1 |
| పశ్చిమ జర్మనీ | 1969 | అజూర్ 1 |
| జపాన్ | 1970 | ఒసూమి 1 (ఉదయ సూర్యుడు) |
| చైనా | 1970 | చికామ్ 1 |
| హాలెండ్ | 1974 | నాస్ |
| స్పెయిన్ | 1974 | ఇంటాసట్ |
| ఇండియా | 1975 | ఆర్యభట్ట |

కనుమ ఎల్లారెడ్డి


## తెల్లమచ్చలకు చికిత్స



తెల్లమచ్చలు నివారణ అసాధ్యమైనదేమీ కాదు. అన్ని వ్యాధుల మాదిరిగానే సకాలంలో సరైన చికిత్స జరిగితే ఇవి కూడా నివారించ బడతాయి. మేము నిరంతర పరిశోధన ఫలితంగా తెల్ల మచ్చల నివారణలో కృతార్థులమైనాము. ఈ ఔషధం శక్తివంతమైనది మరియు సమర్థవంతమైనది. ఇది ఉపయోగించిన వెంటనే చర్మం రంగులో మార్పు ప్రారంభమవుతుంది. సమూలంగా వ్యాధి నాశనం చేయబడి చర్మం యొక్క సహజమైన రంగు త్వరలోనే వచ్చేస్తుంది. ఇతర వైద్యాలతో మీరు విసిగిపోయినా ఒక్కసారి మా మందు వాడి చూడండి మీరే సంతృప్తి చెందుతారు. మీ వ్యాధియొక్క పూర్తి వివరాలు మాకు వ్రాయండి సలహా లేదా వైద్యం కోసం అడగండి.

SHRI AYURVEDIC PHARMACY ( MW/51 )
P.O. KATRI SARAI (GAYA)

## పెండ్లికి ముందు, తరువాత తెల్లమచ్చలకు వైద్యం

మోహమాటం, భయం కారణంగా మీ బలహీనతలు కప్పిపుచ్చుకోకండి. అది మీ వివాహ జీవితంలో సుఖశాంతులను దూరం చేస్తుంది. సకాలంలో సరైన సలహా లేదా వైద్యం ద్వారా కోల్పోయిన మీ యవ్వనం, శక్తి తిరిగి పొందండి. మా ప్రత్యేక చికిత్స యొక్క అరుదైన భస్మము, రసాయనాలు మరియు హెర్బోమినరల్స్ ద్వారా మీ శరీరాన్ని దృఢంగా చేసుకోవడం వల్ల వివాహ జీవితపు యొక్క నిజమైన ఆనందాన్ని పొందండి. మీ వ్యాధి యొక్క పూర్తి వివరాలు వ్రాసి ఉచిత వైద్య సలహా లేదా చికిత్స పొందండి. "ఆనందమయమైన వైవాహిక జీవనం" అనే పుస్తకం ఉచితంగా పొందుటకై మాకు వ్రాయండి.

SHRI AYURVEDIC PHARMACY (MW/GR)
P.O. KATRI SARAI (GAYA)